క్లుప్తంగా

సీసీ రోడ్లకు శంకుస్థాపన

అశ్వాపురం: ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుతోనే పినపాక నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ అన్నారు. మండల పరిధిలోని జగ్గారం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మిస్తున్న రెండు సీసీ రోడ్ల నిర్మాణాలకు గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కోడి అమరేందర్, సర్పంచ్ సున్నం రాంబాబు, ఉప సర్పంచ్ ఆవుల వెంకన్న, నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, కంసాని సత్యనారాయణ, లంకెల రమేష్, ముత్యాల నరసింహారావు, పిట్టా శ్రీను, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు పూర్తి చేయాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరగతిన పూర్తి చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్‌రాజ్ అన్నారు. పట్టణంలోని భగవాన్‌దాస్ కాలనీలో గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిటీ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపంలో పగుళ్లు ఏర్పాడుతున్నాయని ఆరోపించారు. ఈ సమావేశంలో జయరాజు, శ్రీను, శాంతి, రామకృష్ణ, కనకరాజు, రాజు, శ్రీను, ఉదయ్‌కాంత్, విజయ, సయ్యల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం



మందులు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి

కరకగూడెం: మండలంలోని కలవలనాగారం పంచాయతీ పరిధిలో గురువారం నిర్వహించిన ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం అయినట్లు ఆయుర్వేద వైద్యాధికారి సీహెచ్ కుమారస్వామి తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ భూక్య భాగ్యలక్ష్మీ ప్రారంభించగా 165 మందిని పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేసి ఆరోగ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎంఎస్‌ఓ శ్రీనివాస్‌రావు, సిబ్బంది నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి

చంద్రుగొండ: జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు గురువారం వినతిపత్రం అందించారు. తొలుత తహసీల్దార్ కార్యాలయంలో ఈ మేరకు ఆర్‌ఐ ముత్తయ్యకు వినతి అందించారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి సైదయ్య, శెట్టిపల్లి శ్రీనివాస్, నేరెళ్లకుంట సుధాకర్, జ్యోతి నాగేశ్వరరావు, వెలగల మధు, పణితి రవి, ఎంవీ కోటాచారి, ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ మేనేజర్ రమణ

అన్నపురెడ్డిపల్లి: మార్చి 5 నుంచి ఆరు రోజుల పాటు నిర్వహించనున్న మండలకేంద్రంలో శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ మేనేజర్ రమణ అన్నారు. గురువారం గ్రామస్తులతో ఆలయ ప్రాంగణంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడా పద్మ, ఉప సర్పంచ్ పర్సా వెంకటేశ్వర్లు, ఆలయ మాజీ చైర్మన్ వనమా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

ములకలపల్లి : మండలపరిధిలోని తాళ్లపాయ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. పాగళ్లపల్లి సెక్టార్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాళ్లపాయ సర్పంచ్ బైటి రాజేశ్ పాల్గొని, మిల్లెట్‌పుడ్‌ను అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి, అంగన్‌వాడీ టీచర్లు వసంత, రాజేశ్వరి, టీచర్లు అరుణ, సంధ్య, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వ్యక్తిపై కుక్కదాడి

చర్ల: కుక్కదాడిలో వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలోని రేగుంటలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కారం రామకోటయ్య రాత్రి బహిర్భూమికి వెళ్లగా అతనిపై కుక్క దాడి చేసింది. ఈ మేరకు అతనికి తీవ్ర గాయలవ్వగా స్థానికులు అతనిని ఆస్పత్రికి తరలించారు.

జోరుగా.. ఇసుక దందా

- ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లతో రవాణా
- రాత్రీ పగలు తేడా లేకుండా యథేచ్ఛగా తరలింపు
- గోదావరి పరివాహక గ్రామాల్లో డంప్‌లు
- పట్టించుకోని అధికారులు



డంప్ చేసిన ఇసుక



గోదావరి నుంచి ఎడ్లబండిలో తరలిస్తున్న ఇసుక

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. పట్టణానికి ఆనుకుని గోదావరి నది వుండడంతో ఇసుకాసురులకు కాసుల పంట కురిపిస్తోంది. దీంతో అక్రమార్కులకు ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పట్టణం నుంచి ఇతర మండలాలకు, సరిహద్దున వున్న ఏపీలోని గ్రామాలకు సైతం ఇసుకను తరలిస్తున్నారు. గోదావరి నది నుంచి అక్రమంగా ఇసుకను రవాణా తరలించొద్దన్న నిబంధనలు ఉన్నా అక్రమార్కులు ఎవరూ పట్టించుకోవడం లేదు. వారికి స్థానిక రాజకీయ నాయకులు అండదండలు పుష్కలంగా ఉండడంతో వారి అక్రమ వ్యాపారానికి అడ్డు అదుపులేకుండా పోయింది. పట్టణంలో గృహాల నిర్మాణం ఒకసారిగా ఊపందుకోవడంతో ఇసుకకు డిమాండ్ పెరిగింది. ఇదే అదునుగా కొందరు నాయకులు వారి పలుకుబడిని అడ్డుపెట్టుకొని జిల్లాలోని ప్రముఖ పట్టణాలకు సైతం ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. స్థానికంగా ఇసుక ట్రాక్టర్‌కు రూ.5 నుంచి రూ.8 వేల వరకు ఉండగా ఇతర ప్రాంతాలకు తరలించిన్నప్పుడు భారీగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారులు సైతం మామూళ్లు తీసుకుంటూ అక్రమార్కులకు సహకరిస్తున్నారని పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. ప్రతీ రోజు గోదావరి నది నుంచి ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లతో వందల ట్రిప్పులు ఇసుకను తరలిస్తున్న సంబంధిత అధికారులు ఇప్పటి వరకు ఒక కేసు కూడా నమోదు చేసి దాఖలాలు లేవు.

రాత్రివేళల్లో ట్రాక్టర్లు.. పగలు ఎడ్లబండ్లు..

రాత్రి వేళలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు పగటిపూట ఎడ్లబండ్లపై తరలిస్తున్నారు. ఎడ్లబండ్లపై ఇసుకను ఉచితంగా తరలించవచ్చనే నిబంధనలను వారికి అనుకూలంగా మార్చుకొని పదుల సంఖ్యలలో యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. ఇలా తరలించిన ఇసుకను ఒక చోట పోసి ట్రాక్టర్లతో విక్రయిస్తున్నారు. అధికారికంగా ఎలాంటి అనుమతులు లేకున్నా అక్రమార్కుల దందా మాత్రం కొనసాగిస్తున్నారు. ఇసుకను తరలించే సమయంలో అక్రమార్కులు ఇద్దరు వ్యక్తులను ముందు కాపలాకి పంపించి వెనుక ట్రాక్టర్లలో ఇసుకను గమ్య స్థానానికి తరలిస్తారు. చలికాలంలో ప్రారంభమైన ఈ అక్రమ ఇసుక తరలింపు ఎండ కాలం వరకు సాగుతుంది. ఇసుక అక్రమ రవాణాతో భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి. దీంతో రైతులకు సాగునీటికి, స్థానికులకు తాగునీటికి ఇబ్బంది పడాల్సి వస్తుంది.

ఫిర్యాధులు చేసినా ఫలితం శూన్యం..

అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమనే వాదనలు వినిపిస్తున్నాయి. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను కట్టడి చేయాల్సి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నడం గమనార్హం. పట్టణంలో అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు రెవిన్యూ, పోలీసు అధికారులకు ఫిర్యాదులు చేసిన సకాలంలో స్పందించడం లేదని ఫిర్యాదులు చేసిన పలువురు వాపోతున్నారు. పట్టణంలో అధికారికంగా ఎలాంటి ఇసుక రిచ్ లేకపోయిన పట్టపగలే ట్రాక్టర్లతో ఇసుకను గోదావరి నుంచి తరలిస్తున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక రవాణాకు అనుమతులు లేవు



భద్రాచలం పట్టణంలో ఇసుక రవాణాకు ఎటువంటి అనుమతలు లేవు. నింబంధనలకు విరుద్ధంగా ఎవరైన ఆక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటాము. ఆక్రమంగా ఇసుకను తరలిస్తూ పట్టుబడిన ట్రాక్టర్లకు జరిమానా విధిస్తాం. ఒకే ట్రాక్టర్ మూడు సార్లు పట్టుబడితే సీజ్ చేస్తాం.

– శ్రీనివాస్ యాదవ్, తహసీల్దార్, భద్రాచలం

'సీఎస్ఆర్' పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న అధికారుల బృందం

మణుగూరుటౌన్: మండల పరిధిలోని సింగరేణి కాలరీస్ కంపెనీ సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను గురువారం సింగరేణి అధికారులు బృందం పరిశీలించారు. తెలంగాణ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రతిపాదనలతో ఏరియా జీఎం దుర్గం రాంచందర్ ఆదేశాల మేరకు మణుగూరు మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించినట్టు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. మండలంలోని ముత్యాలమ్మ నగర్ పంచాయతీ, గుట్టమల్లారం, సమితిసింగారం పంచాయతీలతోపాటు మణుగూరు మున్సిపాలిటీలోని రాయిగూడెం, శివలింగాపురం, ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు మొత్తం 16 పనులకు రూ.80 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సివిల్ వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రీనాల్డ్, సివిల్ సూపర్‌వైజర్ శ్రావణ్‌లు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో పోస్టర్ ప్రజెంటేషన్



అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో సైన్స్‌డే ను పురస్కరించుకుని గురువారం పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు, రసాయన శాస్త్ర శాఖాధిపతి డి.భద్రయ్య అధ్యక్షతన జరిగిన అధ్యాపకులు వీరన్న, రాగసుమ, హిమజ, వాణి, ఐక్యూసి కో ఆర్డినేటర్ కామేశ్వరరావు, శ్యామ్, శ్రీనివాసరావు, సమీర, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన

దుమ్ముగూడెం: మండలంలోని ధర్మారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటనలో భాగంగా హెచ్‌ఎం నరసింహారాజు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్, బ్యాంక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ఎంఆర్‌సీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో చేపట్టే కార్యక్రమ వివరాలను, సేవలను విద్యార్థులు తెలుసుకున్నారు. కార్యాలయ అధికారులు విద్యార్థులకు స్ఫూర్తివంతమైన మాటలను వివరించి నోట్ పుస్తకాలు, పలకలు, బిస్కెట్లు అందచేశారు.



పోలీస్‌స్టేషన్‌లో సీఐతో విద్యార్థులు

బాధిత కుటుంబానికి పొంగులేటి పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి

చంద్రుగొండ : బీఆర్ఎస్ నాయకుడు సారేపల్లి శేఖర్ సతీమణి నాగశిరోమణికి మరణించగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. గురువారం ఏర్పాటు చేసిన ఆమె సంస్మరణసభలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, రైతుబంధు జిల్లా సమన్వయకర్త అంకిరెడ్డి కృష్ణారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, జారే ఆదినారాయణ, జెడ్పీటీసీ కొడకండ్ల వెంకటరెడ్డి, ఎంపీపీ పార్వతి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని నాగశిరోమణికి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వార్షిక మహోత్సవం



ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

మణుగూరు రూరల్: శ్రీ షిర్డి సాయిబాబా వారి 29వ విగ్రహ ప్రతిష్ఠ వార్షిక మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా మణుగూరు పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం సామూహిక అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

బాబా ఆలయాల్లో పూజలు

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం, అశ్వారావుపేటలోగల సాయిబాబా ఆలయాల్లో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచే భక్తులకు ఆలయాలకు చేరుకొని బాబాను దర్శించుకొని, నైవేద్యాలు సమర్పించి అభిషేకాలు చేశారు. మధ్యాహ్న సమయంలో భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

'రాష్ట్రంలో అరాచక పాలన'



భద్రాచలంటౌన్: మాట్లాడుతున్న శ్రీనివాస్ రెడ్డి



చంద్రుగొండ : మాట్లాడుతున్న ప్రసాద్

భద్రాచలంటౌన్: తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి అరాచక, కుటుంబ పాలన సాగిస్తున్నాడని బీజేపీ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముసుగు శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని రెవెన్యూ కాలనీలో గురువారం జరిగిన ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండలాధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, చెలుబోయిన వెంకన్న, గడ్డం శ్రీహరి, సూరత్ సుదర్శన్, కేశవ్, నిఖిల్, హరీష్ పాల్గొన్నారు.

శ్రమించి పనిచేస్తే అధికారం..

చంద్రుగొండ : కార్యకర్తలు శ్రమించి పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం బీజేపీదేనని అశ్వరావుపేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ డాక్టర్ భూక్యా ప్రసాద్ అన్నారు. మండలంలోని అయన్నపాలెం గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాయమాటలతో బీఆర్ఎస్ రెండుసార్లు అధికారంలోకి వచ్చిందని, ఈ సారి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పంచాయితీలకు కోట్ల నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో గుగులోతు మోహన్‌నాయక్, గుగులోతు నీలవర్ణ, రాజేష్‌నాయక్ పాల్గొన్నారు.

ములకలపల్లి: బీజేపీతోనే దేశంలో సమగ్రాభివృద్ధి సాధ్యమని పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు పాలక్ అమర్‌సింగ్ పవార్ అన్నారు. ప్రజాఘోష బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా గురువారం పార్టీ మండలాధ్యక్షుడు అనుమల శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శక్తి కేంద్ర బూత్ కమిటీ అధ్యక్షుడు శనగవరపు రాము, అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్యా ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు పెండ్యాల అప్పారావు, ప్రధాన కార్యదర్శి శనగపాటి సీతారాములు, బూత్‌కమిటీ అధ్యక్షుడు చెన్నకేశవులు, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, పాలకుర్తి ప్రసాద్, గొడ్ల రాజు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న రేగా కాంతారావు

మణుగూరు రూరల్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 40 కుటుంబాల వారు వివిధ పార్టీలకు రాజీనామా చేసిన గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన అనంతరం రేగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పథకాలతో లబ్ధిని ప్రజలకు వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఎంపీపీ కారం విజయకుమారి, జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు ముత్యం బాబు, అడపా అప్పారావుతో పాటు నాయకులు పాల్గొన్నారు.

కానుకను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలంటౌన్: తెలంగాణ ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల వివాహానికి కానుకగా అందజేస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నగదును సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. 63 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పొదుపు ఖాతాతో కుటుంబానికి భరోసా

భద్రాచలంటౌన్: పోస్టాఫీస్‌లో పొదుపు ఖాతాలు కుటుంబ అత్యవసర సమయంలో భరోసా అని తపాలా శాఖ ఏఎస్పీ వి.సుచెందర్ అన్నారు. భద్రాచలం పట్టణంలోని భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆధ్వర్యంలో గురువారం పోస్టాఫీస్ పొదుపు ఖాతాల మహామేళా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణంలో తపాలా శాఖ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోస్టాఫీస్‌లో ప్రవేశపెట్టి సుకన్య సమృద్ధి అకౌంట్ ఆడపిల్లల బంగారు భవిష్యత్తుకు కొండంత అండ అన్నారు. కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి వద్దకే తపాలా సేవలు

దుమ్ముగూడెం: తపాలా పొదుపు ఖాతా మహోత్సవంలో భాగంగా తపాలా శాఖ సిబ్బంది ఇంటి వద్దకే వెళ్లి తపాలా సేవలు అందిస్తారని గురువారం భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌చార్జ్ ఏఎస్పీ వి.సుచెందర్ అన్నారు. తపాలా పొదుపు ఖాతా మహోత్సవంలో భాగంగా దుమ్ముగూడెం సబ్ పోస్టాఫీస్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం దుమ్ముగూడెం గ్రామంలో పోస్టల్ అధికారులు సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఈ నెల 20 నుంచి 24 శుక్రవారం వరకు దేశవ్యాప్తంగా తపాలాశాఖ పొదుపు ఖాతా మహోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్‌పీ ఎం.జానకి రాముడు, మెయిల్ వర్సెస్ ఆనంద గోపాల్, దుర్గాప్రసాద్, పోస్ట్‌మాన్ కిరణ్, బీపీఎంలు కోటిరెడ్డి, సాగర్, వీర రాఘవరెడ్డి, ఆదిలక్ష్మి, నీరజ, పాషా, వెంకటరాజు పాల్గొన్నారు.



దుమ్ముగూడెం: ర్యాలీలో పోస్టల్ ఉద్యోగులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



మాంసం విక్రయదారులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ

మణుగూరుటౌన్: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మాంసం విక్రయదారులు దుకాణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ ఆదేశించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దుకాణాల వద్ద కుక్కలు ఉండొద్దని, పట్టణంలో రోడ్లమీద కుక్కలు విపరీతంగా పెరుగుతున్నాయని వాటి వల్ల ప్రజలకు మరింత ఇబ్బంది కరంగా ఉంటుందన్నారు. ఇటీవల ఒక చిన్నారిని కుక్కలు విచక్షణా రహితంగా కరిచిన ఘటనలు చోటు చేసుకున్న విషయాలను గురించి వ్యాపారులకు తెలియజేశారు. దీంతో సీడీఎంఏ ఆదేశాల మేరకు ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

సప్తమ బ్రహ్మోత్సవాలు ప్రారంభం



బ్రహ్మోత్సవాలు ప్రారంభిస్తున్న దృశ్యం

మణుగూరుటౌన్: మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి సప్తమ బ్రహ్మోత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సింగరేణి ఉద్యోగులు కార్మికుల కుటుంబాలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 26 వరకు జరిగే ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేషగిరిరావు, పిచ్చేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. యువకులు క్రీడా రంగంలో రాణించాలని, వారికి కనీస సౌకర్యాలను కల్పించే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు తన సొంత ఖర్చులతో వాలీబాల్ కిట్లను అందించారన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ కలపాల దుర్గయ్య, నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, చిప్పనపల్లి బజారయ్య, నార్లపాటి రాములు, గంధం వెంకటేశ్వరరావు నాయకులు తదితరుల పాల్గొన్నారు.



కిట్లు అందజేస్తున్న ఎంపీపీ

అటెన్షన్ ప్లీజ్

డంపింగ్ యార్డు కాదు..!

మణుగూరు మండలంలోని కూనవరం గ్రామపంచాయితీ పరిధిలో కోడిపుంజుల వాగు పరిసరాలు చెత్తాచెదారం, మురుగు నీటి నిలవ్వలతో అధ్వానంగా మారాయి. ఈ బ్రిడ్జి మీదుగా వందలాది మంది ప్రజలు వచ్చి వెళ్తుంటారు. దీంతో ఇక్కడ వెదజల్లే దుర్వాసనతో వాహనదారులు కాకుండా చుట్టుపక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

– మణుగూరు రూరల్



ప్రశ్నించాల్సిన అధికారి : ఏనిక ప్రసాద్, సర్పంచ్, కూనవరం

సెల్ నంబర్ : 94943 63117